తొలి వెలుగు
ఆదివారం, 26 సెప్టెంబర్ 2021
www.tolivelugu.com
హైదరాబాద్
తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)

## నా ఆస్తులు ఇవే !




ఢిల్లీ, తొలివెలుగు: గ్రామ సర్పంచ్ గా పోటీచేస్తున్నలీడర్లు సైతం కోట్లకు కోట్లు బ్యాంకు బ్యాలెన్సులు మెయింటెన్ చేసే కాలం ఇది. మరి దేశ ప్రధానిగా ఏడేళ్లు పూర్తి చేసుకున్న నరేంద్ర మోడీ ఆస్తులెన్నోతెలుసా? పారదర్శకత కోసం ఈఏడాది కూడా మోడీ తనఆస్తులు ప్రకటించారు. తాజాగా 22 లక్షలు పెరిగి మొత్తం..!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఐరాసలో మన సివంగి




న్యూయార్క్, తొలివెలుగు: ఐక్యరాజ్యసమితిలో పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ కశ్మీర్,లద్దాక్‌లు మావేనంటూ చేసిన వ్యాఖ్యల కు భారత్ నుంచి దిమ్మతిరిగే కౌంటర్ పడింది.తూటాల్లాంటి మాటలతో ఇమ్రాన్ కామెంట్స్‌ను చీల్చిచెండాడిన స్నేహ దూబేపై ఇప్పుడు అందరి దృష్టి పడింది. ఇంతకీ ఈ స్నేహ దూబే ఎవరు..!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# నా భారతం..

## మహోన్నత ప్రజాస్వామ్య సౌధం








**న్యూయార్క్, తొలివెలుగు:**

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లయిందన్న మోడీ.. దేశం లోని వైవిధ్యమే ప్రజాస్వామ్యపు పునాదులను పటిష్టపరిచిందని అన్నారు.ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలనుద్దేశించి ప్రసంగించిన మోడీ ప్రస్తుతం కరోనా పరిస్థితుల ను వివరిస్తూ భావోద్వేగానికి గురయ్యారు.భారత ప్రజాస్వామ్యం గొప్పతనాన్ని వివరిస్తూ.. బాల్యం లో రైల్వే స్టేషన్లో టీ అమ్మిన ఒక పిల్లవాడు..ఇవాళ దేశానికి ప్రధాని హోదాలో ఐక్యరాజ్యసమితిలో ప్రసంగిస్తున్నాడనగానే హర్ష ధ్వానాలు మార్మోగాయి. ప్రజా స్వామ్యంలో ఏదైనా సాధ్యమేనని.. సమాజంలో ప్రతీవ్యక్తి సంతోషం గా ఉండాలనేదే భారతీయ తత్వ మని అన్నారు. అటు.. వందేళ్లలో ఎన్నడూ చూడనంత విపత్తును కరోనా తీసుకువచ్చిందని..ఈ సంక్షోభ సమయంలోనూ తాము దేశంలో 3 కోట్ల ఇళ్లు కట్టించి ఇచ్చామని వెల్లడించారు.కరోనా

- భారత్..ప్రజాస్వామ్యానికి మాతృమూర్తి
- రైల్వేస్టేషన్‌లో చాయ్ అమ్మిన పిల్లవాడు
- దేశ ప్రధాని కావటమే అందుకు నిదర్శనం
- భిన్నత్వంలో ఏకత్వం..నాదేశం ఘనత
- ఏకాత్మ మానవవాదం మా సిద్ధాంతం
- వందేళ్లలో కనివినీ ఎరగని కరోనా మహమ్మారి
- ప్రపంచానికి వ్యాక్సిన్ అందించాం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## న్యాయం చేద్దాం



**కటక్, తొలివెలుగు:** దేశంలో అమలవుతున్నచట్టాలపై సీజేఐ జస్టిస్ ఎన్.వి.రమణ మరో సారి కీలక వ్యాఖ్యలు చేశారు. పాత చట్టాలను పునః పరిశీలించాల్సిన అవసరం శాసనసభలపై ఉందని స్పష్టం చేశారు.ఆచరణాత్మకంగా ఉండేలా వాటిని సంస్కరించాలని, ప్రజల అవసరాలకు తగినట్లుగా మార్చాలని కోరారు.ఒడిశా కటక్‌లో స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ కొత్త భవనాన్ని రమణ ప్రారంభించారు. రాజ్యాంగ ఆకాంక్షలను నెరవేర్చడంలో కార్యనిర్వాహక,శాసనసభలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న సీజేఐ..చట్టాలను సరళీకరించడంపై కార్యనిర్వాహక వ్యవస్థ దృష్టి సారించాలని సూచించారు.న్యాయవ్యవస్థ చట్టాన్ని రూపొందించేది కాదని,చట్టాలను అన్వయించి, వివరించే బాధ్యత మాత్రమే దానికి ఉంటుందని ఆయన తెలిపారు.ఈ మూడు వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తేనే చివరి వ్యక్తికి న్యాయం అందుతుందని అభిప్రాయపడ్డారు.

## జడ్ ప్లస్ భద్రత కావాలి



**ఢిల్లీ, తొలివెలుగు:** ఢిల్లీ రోహిణీ కోర్టు ఘటన దేశవ్యాప్తంగా కలకలం రేపింది.ఇది భద్రతా లోపాలను ఎత్తిచూపింది.ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా జిల్లా కోర్టుల్లో భద్రత విషయంలో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది.న్యాయవాది విశాల్ తివారీ ఈ పిటిషన్ వేశారు. రోజురోజుకీ పెరిగిపోతున్నఈ ఘటనలతో జడ్జీలు, లాయర్లకు మాత్రమే కాకుండా న్యాయం కోసం కోర్టుకు వచ్చేవారికి కూడా ప్రమాదం ఉందన్నారు తివారీ.అందుకే పెద్ద నేరస్థులను కోర్టులకు తీసుకురాకుండా వర్చువల్‌గా విచారించాలని కోరారు. అలాగే జిల్లా జడ్జీలు, న్యాయాధికారులకు జడ్‌ప్లస్ స్థాయిలో భద్రత కల్పించాలని విన్నవించారు.

## హస్తినకు అందుకేనా?

**ఢిల్లీ, తొలివెలుగు:**



సీఎం కేసీఆర్ నెలలోపే రెండోసారి ఢిల్లీ వెళ్లారు. మొదటిసారి ఏకంగా 10రోజుల పాటు మకాం వేశారు.ఇప్పుడు మూడు రోజుల అధికారిక పర్యటన ఉందని చెప్తుండగా,పొడిగించే అవకాశం కూడా లేకపోలేదు.సీఎం కేసీఆర్ నిత్యం ఢిల్లీ వెళ్లటం, కేంద్రమంత్రులతో భేటీ అవుతుండటం రాష్ట్ర బీజేపీ నేతలను టెన్షన్ పెడుతోంది. కేసీఆర్-బీజేపీ ఒక్కటేనన్న సంకేతాలు వెళు_న్నాయని బీజేపీ రాష్ట్ర నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే,ఈ దఫా సీఎం కేసీఆర్ ఢిల్లీ టూర్ అసలు ఉద్దేశం మాత్రం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కేంద్రం ఝలక్



**కోల్‌కతా, తొలివెలుగు:** బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఇటలీ పర్యటనకు కేంద్రం నో చెప్పింది. దీదీ టూర్ రాజకీయ కోణంలో ఉంటుందనే ఆలోచనతోనే ఈ టూర్ కు అనుమతి ఇవ్వటం లేదని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుండి సమాచారం వచ్చినట్టు టీఎంసీ వెల్లడించింది.అక్టోబర్‌లో మథర్ థెరిస్సా స్ఫూర్తితో ఇటలీలో ప్రపంచ శాంతి సమావేశం జరగనుంది.ఈ సమావేశానికి నిర్వాహకులు సీఎం మమతా బెనర్జీని ఆహ్వానించారు.ప్రతినిధి బృందంతో కాకుండా కేవలం మమత మాత్రమే రావాలన్నారు.ఇదే విషయాన్ని కేంద్రంకు చెప్తూ తన విదేశీ పర్యటనకు అనుమతించాలని మమత కోరగా, కేంద్రం నిరాకరించింది. **పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ట్వీట్లు.. పాట్లు

**హైదరాబాద్, తొలివెలుగు:**



మంత్రి కేటీఆర్ నెటిజన్లకు మళ్లీ మళ్లీ దొరికిపోతున్నారు.సమగ్ర సమాచారం లేకుండా ట్వీట్లు చేస్తూ పట్టుబడిపోతున్నారు.సింగరేణి కాలనీ చిన్నారి నిందితుడి విషయంలో మొదలైన తడబాటు ఇప్పటికీ కంటిన్యూ అవుతూనే ఉంది. తెలంగాణలో పొలాల్లోకి వెళ్లి మరీ హెల్త్ వర్కర్లు వ్యాక్సిన్లు వేస్తున్నారని గొప్పలు చెప్పుకోబోయి,ఏపీకి చెందిన ఫోటోను పోస్ట్ చేసి భంగపడిన కేటీఆర్..దాన్ని కవర్ చేసుకోవడానికి నానా పాట్లు పడ్డారు.వివరణ ఇస్తూ తాను ఈనాడు,సాక్షి పేపర్లలో వచ్చిన ఫోటోల నే తన ట్వీట్‌లో వాడుకున్నానని.. తెలంగాణలో హెల్త్ వర్కర్లు నిజంగానే గొప్ప పనిచేస్తున్నారని కొనియాడారు. అయితే వివరణ ఇచ్చే ట్వీట్‌లోనూ కేటీఆర్ పొరపాటు పడ్డారు.అటు.. నెటిజన్లు..నమస్తే తెలంగాణ ఉండగా ఆంధ్రా పేపర్లు ఈనాడు,సాక్షిల ఫోటోలను షేర్ చేయాల్సి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## టెర్రరిజం అడ్డా కానివ్వద్దు

### ఆఫ్ఘన్‌పై మోడీ, బైడెన్



**న్యూయార్క్, తొలివెలుగు:** ఆఫ్ఘనిస్తాన్‌లో మారిన పరిణామాలపై భారత ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ల మధ్య కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. ఆఫ్ఘన్ ను ఉగ్రవాదుల అడ్డాగా మారనివ్వరాదని ఇరు దేశాధినేతలు అభిప్రాయపడ్డారు. అటు.. మరో కీలకాంశంలోభారత్‌కుఅగ్రరాజ్యం అమెరికా మద్ధతు లభించింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కలిసి..నిలిచి..గెలిచి!






**హైదరాబాద్, తొలివెలుగు:**

మంది ఎక్కువైతే మజ్జిగ పలుచన వుతుందని సామెత.తెలంగాణ రాజకీయాలు ఇప్పుడు అలాగే కనిపిస్తున్నాయి.కేసీఆర్‌పై పోరాటానికి ఎన్నో వేదికలు,కొత్త పార్టీలు పురుడు పోసుకోవడం పట్ల ఆయన వ్యతిరేకులు సంతోష పడు తున్నా..ఈ పరిణామం చివరికి కేసీఆర్‌కే కలిసొస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కాంగ్రెస్, బీజేపీ, టీజేఎస్, సీపీఐ, సీపీఎం, వైఎస్సార్ తెలంగాణ పార్టీ, బీఎస్పీ,టీటీడీపీ..ఇలా దాదాపు అన్ని పార్టీలు ఇప్పుడు కేసీఆర్‌కు వ్యతిరేకంగా గళం వినిపిస్తున్నాయి.ఇటీవలే బీజేపీ మినహా ఇతర పార్టీలన్నీ కలిసి మహాధర్నాపేరుతో ఒక్కవేదికపై కనిపించి యుద్ధ వాతావారణాన్ని సృష్టించాయి.అయితే ఈ ఉమ్మడి

- తెలంగాణలో మారిన రాజకీయ చిత్రం
- పాలక పార్టీని కలవరపెడుతున్న ప్రతిపక్షాలు
- ఎన్నికల నాటికి ఎవరికి వారే అయితే..!
- విపక్షాల జోష్..కేసీఆర్ కే కలిసొస్తుందా?
- వ్యతిరేక ఓటు చీలే ప్రమాదం వుందా?

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ధరణి దగా..పట్టదా?

### • జర్నలిస్టుల సూటిప్రశ్న

**హైదరాబాద్, తొలివెలుగు:**

ధరణితో భూవివాదాలు పరిష్కారమవుతాయని చెప్పి..ప్రభుత్వం కొత్త ఇబ్బందులను తెచ్చిపెట్టిందని తెలంగాణ జర్నలిస్టుల అధ్యయన వేదిక ఆరోపించింది.ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్రంలో లక్షలాది మంది రైతులు అగచాట్లు పడుతున్నారని విమర్శించింది.హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సదస్సులో పలువురు వక్తలు ధరణి లోపాలు, సర్కార్ నిర్లక్ష్యంపై నిలదీశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# నిరుద్యోగ సంగ్రామ యాత్ర

**సిరిసిల్ల, తొలివెలుగు:**

ఇంటికో ఉద్యోగం రాకపాయె-నిరుద్యోగ భృతి ఏమాయె అంటూ టీఆర్ఎస్ సర్కార్ ను నిలదీశారు నిరుద్యోగులు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొన్న రాష్ట్ర యువత..కేసీఆర్ పై మండిపడ్డారు.ఉద్యోగాల కల్పనలో టీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రశ్నిస్తూ నల్ల కండువాలతో బండితో కలిసి ముందుకు కదిలారు.అంతకుముందు ముస్తాబాద్ ఐకేపీ సెంటర్‌లో జన సంఘ్ స్థాపకులు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు బండి సంజయ్. ఆ తర్వాత..వేలాది కార్యకర్తలు,నిరుద్యోగులతో కలిసి పాదయాత్ర కొనసాగించారు. యాత్రను చూస్తుంటే నిరుద్యోగ గర్జనగా మారినట్లు కనిపిస్తోంది. వెంటనే ఉద్యోగాలు భర్తీ చేయాలంటూ ప్లకార్డులతో నినాదాలు చేశారు నిరుద్యోగులు.త్యాగాలు మావి.. భోగాలు కేసీఆర్ ఫ్యామిలీవా అంటూ నిలదీశారు.ఇంటికో ఉద్యోగం ఇస్తానని అధికారంలోకి వచ్చిన కేసీఆర్..మోసం చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.ప్రభుత్వం నిరుద్యోగ భృతి చెల్లించాలని..ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు నిరుద్యోగులు. కేసీఆర్ ఇంట్లో ఉన్నవారందరికీ ఉద్యోగాలు వచ్చాయి..మరి తమ సంగతి ఏంటని ప్రశ్నించారు. వెంటనే ఉద్యోగ భర్తీ జరగకపోతే మంత్రులను, ఎమ్మెల్యేలను రోడ్లపై తిరగనివ్వమని హెచ్చరించారు బీజేవైఎం కార్యకర్తలు.






- బండి యాత్రలో నిరుద్యోగ గర్జన
- ఉద్యోగాలేవి కేసీఆర్ అంటూ నినాదాలు
- భృతి కూడా ఇవ్వలేని గతి ఏంటి..?
- త్యాగాలు మావి..భోగాలు మీవా?
- నల్లకండువాలతో..వేల మందితో!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కేసీఆర్, జగన్ కూడా..!

హైదరాబాద్, తొలివెలుగు: సేవ్ ఇండియా-మోడీ హటావో నినాదంతో 27న భారత్ బంద్ నిర్వహించనున్నామని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ తెలిపారు.పోర్టులను ప్రైవేటీకరిస్తే స్మగ్లింగ్ ఎక్కువై దేశ భద్రతకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.బిగ్‌బాస్ కల్చర్ తెలుగు రాష్ట్రాల్లో అమలవుతోందని,తెలుగు రాష్ట్రాల మంత్రులు పోటాపోటీగా తిట్టుకుంటున్నారని విమర్శించారు.27న జరగబోయే బంద్‌లో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులూ కూర్చోవాలని నారాయణ డిమాండ్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కార్వీకి షాక్.. 700 కోట్ల షేర్ల ఫ్రీజ్

హైదరాబాద్, తొలివెలుగు:కార్వీ స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పార్థసారథి చుట్టూ ఉచ్చు మరింత బిగుస్తోంది.ఓ వైపు ఈ సంస్థపై పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు అంతకంతకు పెరుగుతోంటే..మరోవైపు ఈడీ విచారణలో వాటికి తగ్గట్టే అక్రమాలు మరిన్ని బయటపడుతున్నాయి.సీసీఎస్ ఎఫ్ఐఆర్ ఆధారంగా తాజాగా రంగంలోకి దిగిన ఈడీ..హైదరాబాద్,గుంటూరు సహా ఆరు ప్రదేశాల్లో కార్వీసంస్థ కార్యాలయాలు,అలాగే పార్థసారథి నివాసాలపై దాడులు చేసింది.ఈ క్రమంలో కార్వీ కంపెనీలతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధమున్నరూ. 700కోట్ల రూపాయల షేర్లను హౌఫ్రీజ్ చేసింది.పార్థసారథితో పాటు అతని కుమారులు,రజత్ పార్థసారథి, అధిరాజ్ పార్థసారథి షేర్లను కూడా ఫ్రీజ్ చేసింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బిట్స్‌లో ఫైట్.. స్టూడెంట్ మృతి

వరంగల్, తొలివెలుగు:విద్యార్థుల మధ్య చెలరేగిన ఘర్షణ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిందీ దారుణం.లక్నేపల్లి శివారులోని బిట్స్ కాలేజ్ లో విద్యార్థులు రెండు గ్రూపులుగా విడిపోయి కొట్టుకున్నారు.ఈ క్రమంలో సంజయ్ అనే విద్యార్థిని మరో విద్యార్థి భవనంపై నుంచి తోసేశాడు.బిల్డింగ్ పైనుంచి పడడంతో సంజయ్‌కి తీవ్ర గాయాలయ్యాయి. కాసేపటికే చనిపోయాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## 30 నిమిషాల్లో ఖాళీ



తిరుమల, తొలివెలుగు:
తిరుమల శ్రీవారి దర్శనం టికెట్లను టీటీడీ బోర్డు ఆన్‌లైన్‌లో పెట్టింది. మొత్తం 35రోజుల టికెట్లను ఆన్‌లైన్‌లో పెట్టగా కేవలం 30 నిమిషాల్లో అన్నీఅయిపోయాయి.రోజుకు 8వేల సర్వదర్శనం,300ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు కూడా అయిపోయాయి.సెప్టెంబర్ 26 నుండి అక్టోబర్ వరకు ఈ టికెట్లను భక్తులకు అందుబాటులో ఉంచారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కిక్కు దిగిందా..!

**ఢిల్లీ, తొలివెలుగు:**
బీర్ల కంపెనీలకు భారీ ఎదురు దెబ్బ తగిలింది. మార్కెట్ నిబంధనలకు విరుద్ధంగా రేట్లను పెంచేస్తున్న సంస్థలకు షాక్ ఇచ్చింది సీసీఐ.ఏకంగా 873 కోట్ల జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ ఫైన్ బారినపడ్డ వాటిలో యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్,కార్ల్స్ బర్గ్ ఇండియా,ఆల్ ఇండియా బ్రూవర్స్ అసోసియేషన్ సహా 11 కంపెనీలున్నాయి.ఈ కంపెనీలు సిండికేట్ అయి ఏపీ సహా పలు రాష్ట్రాల్లో బీర్ల అమ్మకాలతో పాటు సరఫరాలో అవకతవకలకు పాల్పడ్డట్లు ఆరోపణలున్నాయి.



**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బస్ ను ఢీకొట్టిన లారీ

హైదరాబాద్, తొలివెలుగు:హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. భద్రాచలం డిపోకి చెందిన బస్ హైదరాబాదు నుండి భద్రాచలం వెళ్తుండగా..కామినేని హాస్పిటల్ దాటిన తర్వాత వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టింది.దీనితో బస్సు రోడ్డుకు ఓ వైపు ఒరిగింది.ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం హౌజరగలేదు బస్సు వెనక భాగం మాత్రం నుజ్జునుజ్జు అయింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## భారీ అగ్నిప్రమాదం

కాకినాడ, తొలివెలుగు:తూర్పుగోదావరి జిల్లా కాకినాడ బీచ్ రోడ్డులో భారీ అగ్నిప్రమాదం జరిగింది.జీఎంఆర్ పవర్ ప్లాంట్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.అంతకంతకూ వ్యాపిస్తూ ప్లాంట్‌ను చుట్టుముట్టాయి.వెల్డింగ్ పనులు చేస్తుండగా నిప్పురవ్వలు అంటుకుని ప్రమాదం జరిగినట్లుగా భావిస్తున్నారు.విషయం తెలిసిన వెంటనే ఫైర్ సిబ్బంది స్పాట్‌కు చేరుకుని మంటలు ఆర్పివేశారు. భారీగా ఆస్తినష్టం జరిగినట్టు భావిస్తున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## టీటీడీపై విషం కక్కొద్దు

**తిరుపతి, తొలివెలుగు:**



తిరుమల శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను జియో సంస్థ సబ్ డొమైన్‌లో విడుదల చేయడం వివాదాస్పదమైంది.దీంతో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి క్లారిటీ ఇచ్చారు. జియో సంస్థ సేవాగుణంతో ఈ సేవలను అందించేందుకు ముందుకొచ్చిందని చెప్పారు.టీటీడీ టిక్కెట్స్ అని కొడితే అది జియో మార్టుకు వెళ్లిందని ఎంపీ రఘురామ కృష్ణరాజు విమర్శలు చేశారు.టిక్కెట్ల విడుదలలో సాంకేతిక సమస్యలు ఉంటాయని జియో మార్ట్ కు ముందుగానే ఎలా తెలిసిందని ఆయన నిలదీశారు.భవిష్యత్ లో శ్రీవారి ప్రసాదాలు జోమాటో,స్విగ్గీలో కొనుగోలు చేయాల్సి వస్తుందేమోనని భక్తులు భయపడుతున్నట్లు ఆరోపించారు రఘురామ.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బట్టలుతికితేనే బెయిల్

**పాట్నా, తొలివెలుగు:**

**- కామాంధుడికి వెరైటీ శిక్ష**

అత్యాచారయత్నం చేసిన ఓ కామపిశాచికి బెయిల్ ఇచ్చే క్రమంలో బిహార్ కోర్టు విచిత్రమైన షరతు పెట్టింది.తన గ్రామంలోని స్త్రీల దుస్తులని ఆరునెలల పాటు ఉచితంగా ఉతికి,ఇస్త్రీ చేయాలనిఆదేశించింది. అందుకు అయ్యే ఖర్చును కూడా అతడే భరించాలని తేల్చిచెప్పింది. బిహార్‌లోనిమజోర్ గ్రామానికి చెందిన లాలన్ కుమార్ చాకలి వృత్తిలో ఉన్నాడు.గత ఏప్రిల్ నెలలో ఓ మహిళపై అత్యాచారయత్నం చేసిన కేసులో అరెస్ట్ అయ్యాడు. బెయిల్ హౌకోసం కోర్టులో పిటిషన్ వేయగా..న్యాయస్థానం ఈ వింత నిబంధన పెట్టింది. మజోర్ గ్రామంలో 2 వేల మంది మహిళలు ఉన్నారు. కోర్టు తీర్పు పట్ల వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.



**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## యాప్ పేరుతో కుచ్చుటోపీ

హైదరాబాద్, తొలివెలుగు:బిట్ కాయిన్ చీటర్స్ ముఠా చేతిలో మోసపోయాడు మరో యువకుడు.కే-కాయిన్ యాప్ డౌన్లోడ్ చేయించి ఆ యువకుడి నుంచి 8 లక్షల సొమ్మును కొట్టేశాడు కేటుగాడు.పూర్తి వివరాల్లోకి వెళ్తే..అంబర్ పేటకు చెందిన నరేష్‌ను ట్రాప్ చేసి బైనాన్స్ డాట్ కామ్ హౌవెబ్సైట్ ద్వారా డబ్బులు డిపాజిట్ చేసి కే-కాయిన్ యాప్ ద్వారా హౌట్రేడింగ్ చేయవచ్చని నమ్మించాడు ఓ కేటుగాడు. పలు విడతలుగా మొత్తం ఎనిమిది లక్షలు పెట్టుబడిని పెట్టాడు నరేష్.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## కన్నతల్లిని కడతేర్చాడు

వికారాబాద్, తొలివెలుగు: వికారాబాద్ జిల్లా పరిగి మండలం కుదావంద్ పూర్‌లో దారుణం చోటు చేసుకుంది.కన్నతల్లినే చంపేశాడు కసాయి కొడుకు బలవంత్. తల్లి భీమమ్మవయసు 55 ఏళ్ళు. రైతు బంధు, వితంతు పెన్షన్ కోసం నిత్యం తల్లితో గొడవ పడేవాడు బలవంత్.అలాగే నిన్న రాత్రి కూడా పెన్షన్ డబ్బుల కోసం హౌతల్లితో గొడవ పడ్డాడు. చంపేస్తే రైతు భీమా వస్తుందని భావించి హత్య చేశాడు. తనే హత్యచేసి తల్లిని ఎవరో చంపారంటూ స్థానికులను కూడా నమ్మించే ప్రయత్నం చేశాడు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## బంగారు తెలంగాణలో.. బడి పిల్లలే పంతుళ్లు





**పలిమెల, తొలివెలుగు:**

కేసీఆర్ పాలనలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ ఎంత అద్భుతంగా ఉందో చెప్పేందుకు ఇదో ఉదాహరణ. బంగారు తెలంగాణలో రేపటి పౌరుల భవిష్యత్తు ఎలా వెలిగిపోనుందో చాటేందుకు చిన్న సాక్ష్యం.కేజీ టూ పీజీ ఫ్రీ ఎడ్యుకేషన్ అంటూ తెలంగాణ ప్రజలను మునగచెట్టు ఎక్కించిన కేసీఆర్..తాను కుర్చీ ఎక్కాక ఎలా వంచించారో,సర్కార్ బడులను ఎంతకు దిగజార్చారో జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలానికి వెళ్తే కళ్లకు

- కేజీ టూ పీజీ ఫ్రీ సరే..
- ఇంతకీ ఉన్నస్కూళ్లకు టీచర్లేరి?
- 13 స్కూళ్లకు..ఏడుగురే ఉపాధ్యాయులు
- పలిమెల మండలంలో దుస్థితి
- చాలా చోట్ల బడులకు తాళాలు
- మరి వీటిపై ట్వీట్లు చేయరా సార్..!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఐయాం సారీ



**హైదరాబాద్, తొలివెలుగు:** పీసీసీ చీఫ్ పై తీవ్ర ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పారు.రేవంత్ రెడ్డి ప్రొటోకాల్ పాటించటం లేదని, సీనియర్లను తాను పట్టించుకోవటం లేదని మీడియా ముందు జగ్గారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు.కాంగ్రెస్ లో ఒక్కరే హీరో కావాలనుకుంటే కాలేరన్నారు.అయితే, పార్టీలోని వర్కింగ్ కమిటీ నేతలతో పాటు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ల మీటింగ్ లో జగ్గారెడ్డి వ్యాఖ్యలపై ఏఐసీసీ నేతలు నిలదీసినట్లు తెలుస్తోంది.దీంతో జగ్గారెడ్డి క్షమాపణ కోరారు. మీడియా ముందుకు రావటం తన తప్పేనని అంగీకరించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఏపీ..బీ కేర్ ఫుల్

**విశాఖ,తొలివెలుగు:**



తూర్పు మధ్య బంగాళా ఖాతంలోకొనసాగుతున్న తీవ్ర వాయు గుండం రాగల 12 గంటల్లో బలపడి తుపానుగా మారనుందని వాతావరణ శాఖ ప్రకటించింది. వాయుగుండం పశ్చిమ దిశగా పయనించి రేపుసాయంత్రానికి ఉత్తరాంధ్ర (విశాఖ) -దక్షిణఒడిశా(గోపాల్ పూర్) మధ్య కళింగపట్నం సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపింది.దీని ప్రభావంతో కోస్తాలో మోస్తారు నుండి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ఉత్తరాంధ్రలో కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/